ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -248 | పేజీలు - 12 | వెల - 03/- | శనివారం 20 డిసెంబర్ 2025


## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

**డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్**

**లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి**

**కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



హైదరాబాద్,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులుమిగతా 2లో...

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

**సరదాగా ముచ్చిటించుకున్న సభ్యులు**

**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**



న్యూఢిల్లీ,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తనమిగతా 2లో...



## భారత్‌తో సంబంధాల కోసం.. డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

**డిఫెన్స్ పాలసీలో కీలక అంశాలు**

**డిఫెన్స్ రంగంలో భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం**

**స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత ఉమ్మడి లక్ష్యాల సాధన**

**చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందడం**

# నల్లమల సాగర్ కు అనుమతివ్వండి

## పలువురు కేంద్రమంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ

**పోలవరం నిధుల విడుదలకు పాటిల్‌కు వినతి**

**ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని విన్నపం**

**పథకాలతో చేయూత ఇవ్వాలని నిర్మలమ్మకు వినతి**

**దుగరాజపట్నంపై అనుమతులపై సోనోవాల్‌తో చర్చలు**





న్యూఢిల్లీ,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబుదిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.మిగతా 2లో...

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి





**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**హైదరాబాద్‌లో పీఎస్‌సీ చైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము**

**నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు**

**అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన**

హైదరాబాద్,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు.మిగతా 2లో...




## మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

**తిరుపతి,భీమవరంలకు తొలి రెండు స్థానాలు**

అమరావతి,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా..మిగతా 2లో...

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

**9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ**

**సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**



అమరావతి,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. మిగతా 2లో...

## నన్నయ వర్సిటీ నూతన భవనాల ప్రారంభం



**రాజమండ్రిలో పర్యటించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

**నన్నయ్య వర్సిటీలో రూ.34 కోట్లతో నూతన భవనాల ప్రారంభం**

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**ఇన్నోవేషన్ హబ్, అంతర్జాతీయ స్టడీస్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి**

**ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు**

2లో.

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

**నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు**

**హెూలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ**

**మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా**

**కొత్త టైం టేబుల్‌ను విడుదల**

2లో.



8లో.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు

తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి
# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

### మహిళల పట్ల సున్నితత్వం అవసరం

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

### 'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు ద ృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్క ృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. "త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.

ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

# నన్నయ వర్సిటీ నూతన భవనాల ప్రారంభం

### రాజమండ్రిలో పర్యటించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

రాజమండ్రి **డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాజమండ్రిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, చారిత్రక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**నన్నయ్య వర్సిటీలో నూతన భవనాలు**

మంత్రి లోకేశ్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. అక్కడ రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంజీరా బ్లాక్ పేరుతో నిర్మించిన పరీక్షల భవనం, గౌతమి బ్లాక్ పేరుతో ఏర్పాటు చేసిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, ఇంద్రావతి బ్లాక్‌గా నామకరణం చేసిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో అభివృద్ధి పనుల పరంపర**

నన్నయ్య విశ్వవిద్యాలయం కార్యక్రమానికి ముందు మంత్రి లోకేశ్ రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. తొలుత కళాశాల ప్రధాన ద్వారం వద్ద నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ సహకారంతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత 'హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్' సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌ను కూడా మంత్రి ప్రారంభించారు.


వందేమాతరం ఉద్యమంలో కళాశాల పోషించిన చారిత్రక పాత్రకు గుర్తుగా ఏర్పాటు చేసిన 'వందేమాతరం మూవ్‌మెంట్ మెమోరియల్'ను, సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్కును ఆయన ఆవిష్కరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ భవనాన్ని ప్రారంభించి, అంతర్జాతీయ విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అభివృద్ధిలో ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మంత్రి లోకేశ్ అభినందించారు. రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) నిధులతో రూ.32 లక్షలతో ప్రధాన ద్వారం, పూర్వ విద్యార్థి నున్న తిరుమల రావు, రూసా సహకారంతో రూ.70 లక్షలతో కామర్స్ బ్లాక్, మరో పూర్వ విద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు సహకారంతో రూ.11 లక్షలతో అంతర్జాతీయ స్టడీస్ సెంటర్ నిర్మించినట్లు అధికారులు వివరించారు. హన్స సొల్యూషన్స్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ.1.2 కోట్లతో ఇన్నోవేషన్ హబ్‌ను నిర్మించగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఏఐ-డ్రివన్ డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై. మేఘా స్వరూప్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామచంద్రరావు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్లమల సాగర్ కు అనుమతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కీ పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్-1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్-1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే



కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్-1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

-----------------

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి)

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజీ తరువాయి)

నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

# మానవ ప్రమయం లేకుండా పరకామణి లెక్కింపు
## ఏఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం
## టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి,డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు పక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

### నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు -హెూలీ, రంజాన్ నేపథ్యంలో తేదీల సవరణ

### మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా

### కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసిన ఇంటర్ బోర్డు

అమరావతి,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల దృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి.వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు.మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.

ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

# క్రిస్మస్-న్యూఇయర్ గిఫ్ట్ లింకుల పేరుతో సైబర్ మోసాలు

## అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 19)**
క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ పేరుతో సోషల్ మీడియాలో వస్తున్న అనుమానాస్పద లింకుల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ఆశలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పండుగల సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో విక్రయాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, గిఫ్ట్ కార్డులు గెలుచుకున్నారని చెప్పుతూ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలతో పాటు ఈ%--%మెయిల్స్ ద్వారా లింకులు పంపుతూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.




ఆ లింకులను క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ వంటి కీలక వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఫోన్ నంబర్ ఆధారంగా బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు అక్రమంగా విత్‌డ్రా అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

### జిల్లా ఎస్పీ సూచనలు

ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకండి.

వ్యక్తిగత, బ్యాంక్ సంబంధిత వివరాలను అపరిచిత లింకుల్లో నమోదు చేయవద్దు.

సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీసులను సంప్రదించండి.

సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్: 1930

**www.cybercrime.gov.in** వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

ఫిర్యాదు చేసిన వారి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, భయపడకుండా బాధితులు ముందుకు రావాలని జిల్లా ప్రజలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కోరారు.

# యధావిధిగా మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి

## -సీఐటీయూ నాయకులు భాస్కర్.




**పాణ్యం, ప్రతినిధి, డిసెంబర్,19,(ప్రజా రిపబ్లిక్ న్యూస్),** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, భారత జాతిపిత మహాత్మా గాంధీ పేరుని తొలగించి వీ.బీ. జి.రామ్. జి.పేరు మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్రాలపై 40% నిధులు భారం వేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పాణ్యం గ్రామపంచాయతీ ఆఫీస్ ఆవరణలో గాంధీ గ్రహానికి వినతిపత్రం,అందజేశారు. గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు గ్రామపంచాయతీ కార్మికులు ఆటో వర్కర్లు పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ కు పిన్నాపురం ఉపాధ్యాయుడు

**పాణ్యం, ప్రతినిధి డిసెంబర్, 19,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు పాణ్యం మండలం పిన్నపురం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సుమీయోన్ ఎంపికైనట్లు ఎంఈఓ కోటయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎస్పిజి హై స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి జిల్లా సైన్స్ ఫేయిర్ ఉపాధ్యాయుల విభాగం పోటీలలో పిన్నాపురం జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం సుమియోన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల23, 24 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఉపాధ్యాయుడు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమియోన్ ను డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎంఈఓలు కోటయ్య, సుబ్రమణ్యం2, ఉపాధ్యాయ సంఘాలు అభినందించారు.




# హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం

### ప్రభుత్వ వైఫల్యాలపై ఎస్.వి. మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### పేదల విద్యా-వైద్య హక్కులను కాలరాస్తోంది :కర్నూలు వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 19)**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, కర్నూలు ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈరోజు కర్నూలులో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, పేదలకు విద్య, వైద్యాన్ని దూరం చేయడమే ఈ ప్రభుత్వ అసలు అజెండాగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అంటే పేదల భవిష్యత్తును వేలం వేయడమేనని మండిపడ్డారు. కోటి సంతకాల ఉద్యమం రాజకీయ కార్యక్రమం కాదని, ప్రజల ఆక్రోశానికి ప్రతీకగా చేపట్టిన ప్రజా ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలు సంతకాలు చేసి వినతిపత్రాలు అందజేసినా ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల స్వరాన్ని వినకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఈ పోరాటాన్ని కేంద్రం దాకా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రజలతో ఆడుకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఘాటుగా వ్యాఖ్యానించారు. చివరగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, పేదల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవడి సేవలో బిజెపి నాయకులు గురురాజు దేశాయ్



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్)**
పుణ్యక్షేత్రమయిన మంత్రాలయంశ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థుల వారిని కలిసిన కూటమి ప్రభుత్వం నాయకులు. ఈ సందర్భంగా తెలుగుదేశం మాజీ జిల్లా అద్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మరియు బిజెపి నాయకులు ఆత్మ నిర్బర్ భారత్ సంకల్ప్ అభియన్ జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం ప్రొగ్రాము ఇంచార్జి శ్రీ గురురాజ్ దేశాయ్ మట్లాడుచూ అదోని జిల్లా ఏర్పాటుకై అన్ని వర్గాలవారు కృషి చేస్తున్నారు కాబట్టి మీ వంతు సహాయసహకారం కావాలని స్వామిజి ని కోరారు. స్వాములవారు స్పందిస్తూ మన ప్రాంతీయ వాసుల అభివృద్ధి కొరకు అదోని జిల్లా యేర్పాటుకై శ్రీ రాఘవేంద్ర స్వాములవారి ఆసీస్సులు తప్పకుండా ఉంటాయని అన్నారు. అలాగే తొందరలొనే అదోని జిల్లా ఏర్పాటుపై కేంద్ర మంత్రులతో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు.




ఈ కార్యక్రమంలో మంత్రాలయం టిడిపి నాయకులు శ్రీ పన్నగ వెంకటేశ్ స్వామి విజయ్ మరియు నందవరం మాజీ సర్పంచి ఎల్ఎల్సి చైర్మన్ రామన్నగౌడ్ కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# హనుమాన్ ధర్మజ్యోతి కార్యక్రమం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

### : జగన్నాథ గట్టు ఆంజనేయస్వామిని దర్శించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 19)**
జగన్నాథ గట్టు మీద గల ఆంజనేయస్వామి దేవస్థానంలో విశ్వ హిందూ పరిషత్, భజరంగదల్ మరియు శ్రీ రూపాల సంగమేశ్వర జగన్నాథ గట్టు అభివ ృద్ధి సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ హనుమాన్ ధర్మజ్యోతి కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని కోరుతూ కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ప్రత్యేకంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరేగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, జగన్నాథ గట్టు ఆంజనేయస్వామి అనుగ్రహంతో హనుమాన్ ధర్మజ్యోతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, అధిక సంఖ్యలో భక్తుల పాల్గొనడంతో విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ మహొూత్సవం ద్వారా ప్రజలకు శ్రేయస్సు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్ర ప్రజలందరికీ శుభఫలితాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొని ఎమ్మెల్యే తో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# ఆదోని జిల్లా సాధన కై రహదారిని దిబ్బంధం

## -విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణంలో శివ సర్కిల్ రాష్ట్ర రహదారి ఆదోని జిల్లా సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో అరగంటసేపు రహదారిని నిర్బంధం చేసిన విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులు కావున భారీ ఎత్తు నా నిలిచి పోయిన వాహనాలు ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు గణేష్, సత్యన్న రాజు సత్యనారాయణ రెడ్డి ఆఫ్రిది కృష్ణ మహేంద్ర కాజా ఉదయ్ శేఖర్ నల్లారెడ్డి రఘునాథ్ రవి సురేంద్ర శేఖర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని ప్రాంతంలో వలసలు నివారించాలన్న త్రాగునీరు సాగునీరు అందాలన్నా ఉపాధి కావాలన్నా ప్రాణాలు నిలవాలన్నా ఆదోనిని జిల్లా చేయాలని అదేవిధంగా దేశంలోనే అక్షరాస్యత లో వెనకబడినటువంటి ప్రాంతం ఆదోని డివిజన్ ఆదోని జిల్లా చేసారంటే ఈ ప్రాంతానికి సంబంధించినటువంటి ఐదు నియోజకవర్గాలు ఎమ్మిగనూరు మంత్రాలయము పత్తికొండ ఆలూరు నియోజకవర్గాలు అభివృద్ధి కావడానికి దోహదపడుతుందని పరిశ్రమలు రావడానికి వీలవుతుందని అదేవిధంగా 63 శాఖలకు సంబంధించినటువంటి కార్యాలయాలు కూడా ఈ ప్రాంత నియోజకవర్గ మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా ఆదోని జిల్లా అయిందంటే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది నాణ్యమైన విద్య వైద్యం కూడా అందుతాయని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు మహబూబ్ వీరేష్‌పాల్గోన్నారు.



# నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయానికి విజయం

## రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా జిల్లా హెడ్ పోస్టాఫీసు ఎదుట కాంగ్రెస్ నిరసన




**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 19)**
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, శ్రీమతి సోనియా గాంధీ ని నిర్దోషులుగా ప్రకటించిన ధర్మాసన తీర్పుకు మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని భాష మాట్లాడుతూ, సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన నేషనల్ హెరాల్డ్ కేసు తప్పుడు కేసు అని కోర్టు స్పష్టంగా నిర్ధారించిందన్నారు. ఆరు మిలియన్ డాలర్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలకు ఆధారాలు లేవని ధర్మాసనం కొట్టివేసిందని తెలిపారు. బీజేపీ కక్ష సాధింపు రాజకీయాలు మానేసి దేశాభివృద్ధిపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. గాంధీ కుటుంబం దేశానికి సేవ చేసిన త్యాగాల కుటుంబమని, అలాంటి కుటుంబంపై తప్పుడు ఆరోపణలు ప్రజలు నమ్మరని అన్నారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి, కార్యాలయం ఎదుట"సత్యమేవ జయతే", "అబద్ధం ఓడింది – న్యాయం గెలిచింది",
"రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నశించాలి",
"కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఆగాలి",
"బీజేపీ ప్రభుత్వ కక్ష సాధింపు రాజకీయాలు మానాలి",
"దేశాన్ని రక్షించేది కాంగ్రెసే" వంటి నినాదాలు చేశారు.

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎం. ఖాద్రి భాష, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బి. మహేంద్ర నాయుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ. సూర్యప్రకాశ్ రెడ్డి, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు జి. వెంకటస్వామి, డబ్ల్యు. సత్యరాజు, బి. సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ భాష, వార్డు ఇన్‌చార్జీలు ఎన్. సుంకన్న, హుస్సేన్ భాష, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## బోనపల్లె ఫ్రాన్సిస్ కుటుంబానికి సింగపూర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5 వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టీ.రామసుబ్బమ్మ, సతీమణి టి. రేణుక




**పాములపాడు డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోనపల్లె ఫ్రాన్సిస్ ని మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, సింగపూర్ టేకూరి. నాగేశ్వరావు సతీమణి టేకూరి. రేణుక లు పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని హామీ అన్నారు. అనంతరం ఆయన కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్. నాగేశ్వరావు తరపున మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక, కుమారులు కుందన్, యువ లు పండ్లు ఇచ్చి, 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించి, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,సుబ్బారావు,సురేష్,దార జీవన్న,చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు

## వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు బట్టలు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ, సింగపూర్ నాగేశ్వరావు సతీమణి టేకూరి రేణుక



**పాములపాడు డిసెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు తరఫున మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక, కుమారులు టేకూరి. కుందన్, టేకూరి. యువ లు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఆయన సతీమణి టేకూరి. రేణుక లు మాట్లాడుతూ అందరితోపాటు వాళ్లు కూడా అన్ని పండుగలకు మంచి దుస్తులు వేసుకొని సంతోషంగా గడపాలని ప్రతి సంవత్సరం వికలాంగులకు, వృద్ధులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులమని, వృద్ధులమని అధైర్యపడొద్దు మీకు అన్ని విధాలుగా మేము తోడుగా ఉంటామని పిలుపునిచ్చారు. ఈ సమాజ సేవా కార్యక్రమాలు గత 17 సంవత్సరాలుగా వేంపెంట గ్రామం మొదలుకొని సింగపూర్ దేశం వరకు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. మా కుటుంబం రాజకీయాలకతీతంగా, కుల మతాలకు అతీతంగా, పేదరిక నిర్మూలన కోసం మతసామరస్యంతో మానవత్వంతో అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించి, చేయూతను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామబూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, సుబ్బారావు, మద్దూరు ప్రసాద్, చిన్నస్వామి ఆచారి, శేషిరెడ్డి, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు



**గుత్తి డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతున్ని ఆశీస్సులు నిత్యము ఉండాలని మనసు పూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకొనుచు గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోడీ శ్రీనివాస్ యాదవ్ మరియు వన్నె దొడ్డి మాజీ సర్పంచ్ మోడీ పద్మావతి

## దేగులహాల్ లో మిరప, కందిలో గంజాయి సాగు







**చిప్పగిరి, డిసెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం దేగులహల్ గ్రామంలో మిరప, కంది, లో గంజాయి సాగు చేస్తున్నారని సమాచారం రావడంతో దేగుల హాల్ గ్రామ రెవెన్యూ పొలాల్లో శుక్రవారం దాడులు నిర్వహించారు ,గంజాయి సాగును కనుగొన్నారు, ఈ దాడుల్లో సీఐ రవిశంకర్ రెడ్డి, ఆలూరు ఎక్స్చేంజ్ సీఐ లలిత, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఏడిఏ చెంగల్ రాయుడు, గంజాయిని కనుగొన్నారు, సిఐ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేగులహల్ గ్రామానికి చెందిన ఉమినేబాద్ శివయ్య సర్వేనెంబర్ 173 లో 5 ఎకరాలు కంది, 176 సర్వేనెంబర్ లో పది ఎకరాలు మిరప సాగు చేస్తున్నారని ఆ పంటలలో అక్కడక్కడ గంజాయి సాగు చేశాడని అధికారులు పరిశీలన చేస్తున్నారని, ఎంత గంజాయి అనేది చెప్పలేమని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకరయ్య, ఖాదర్ భాష, గ్రామ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న ర్యాలీలో ఐలు పాల్గొనదు

### -జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈరమాసప్ప, సతీష్

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** ఈనెల డిసెంబర్ 22 న (సోమవారం) అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న ర్యాలీకి ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఐలు కి సంబంధం లేదని ఓ ప్రకటనలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈరమాసప్ప, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్, సీనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం ఐలు సంఘం అనేక రూపాల్లో పోరాటాలు చేస్తోందన్నారు. గతంలో జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం, జూనియర్ న్యాయవాదులకు న్యాయ మిత్ర పథకం ద్వారా రూ. 10 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. అందులో భాగంగా బార్ అసోసియేషన్ లో వినతి పత్రాలు, కరపత్రాల విడుదల, అనేక నిరసనలు చేసామని అన్నారు. న్యాయవాదుల కోసం ఇంటి స్థలాలు కేటాయించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించామన్నారు. అయితే ఐలు సంఘం నాయకులను సంప్రదించకుండా వారు చేస్తున్న కార్యక్రమానికి ఐలు మద్దతిస్తున్నట్లు పాంప్లెట్ వేయించుకున్నారని ప్రచారం చేస్తున్నారు. కాబట్టి ప్రస్తుతం అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ర్యాలీలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు పాల్గొనదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఐలు నాయకులు, న్యాయవాద మిత్రులు, జూనియర్ న్యాయవాదులు, ఈ ర్యాలీకి ఐలు సంఘానికి సంబంధం లేదని అందరూ గమనించగలరని విన్నవించారు.

# ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం ఆపాలి

### ఈ నెల 22న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి -సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.రామకృష్ణ



**అనంతపురం (ఆత్మకూరు), డిసెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్),** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ ఘర్, మిషన్ అజీవిక గ్రామీణ్ " అనే కొత్త బిల్లు ను తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తోందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలపై భారం పడేవిదంగా చర్యలకు పూనుకోవడాన్ని ప్రభుత్వం అడ్డుకొని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించిందని సూచించారు. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదని, వేతనాలు పెరుగుదల,పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం,సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందని, చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో అని అనుమానం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రాల మీద భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నదన్నారు. వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయలు సగటు వేతనం కాకుండా, 240 రూపాయలు సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా, ప్రజలు, మేధావులు, పౌర సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదించారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారని, ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనపడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మా దగ్గర డబ్బులు లేవని అరుస్తున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారని తెలియజేశారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీకి బడ్జెట్ రూ.10 వేల కోట్లు అవసరం ఉంటుందని, మరి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదయోగ్యము కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రలను వ్యతిరేకించాలన్నారు. అడగకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజవర్గ కార్యదర్శి ఎం.రమేష్, నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ, మండల కార్యదర్శిబండారు శివ, గోపాల్ నాయక్, సరస్వతి , నల్లమ్మ, లక్ష్మి, లలితమ్మ ,లక్ష్మీదేవి, గోవిందు, హనుమన్న ,కృష్ణమూర్తి ,నాగరాజు నాయక్, తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎమ్.శ్రీ పథకం కింద మండల విద్యా అధికారి ఓంకార్ యాదవ్ ఐడెంటిటీ కార్డుల ను పంపిణీ



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు పి. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓర్వకల్లు నందు పి.ఎమ్.శ్రీ పథకములో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ తరపున ఐడెంటిటీ కార్డ్స్ ను పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి సరఫరా చేసారు. ఐడి కార్డులను విద్యార్థులందరికీ మండల విద్యాధికారి జి. ఓంకార్ యాదవ్ అందజేస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని, ఆ వనరులను అంది పుచ్చుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరారు. విద్యార్థులు ప్రతిస్పందిస్తూ పదవ తరగతి పరీక్షలలో 550 మార్కులకు పైగా 5 మంది విద్యార్థులు చేతులు ఎత్తారు. మనమంతా కలిసి కట్టుగా టీమ్ వర్క్ తో పనిచేసి పదవ తరగతి పరీక్షలో 90 శాతానికి పైగా ఉత్తీర్ణతను సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమములో మనోహర్, ఉషారాణి, శ్రీదేవి మున్నగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం సమస్యలను పరిష్కరించండి

### మందకృష్ణ మాదిగను కోరిన శిరిశాల రాంబాబు





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** మాన్యశ్రీ మందకృష్ణ మాదిగను హైదరాబాదులోని ఆయన నివాసంలో బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం బేడ బుడగ జంగాలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ మందకృష్ణ మాదిగకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బేడ బుడగ జంగాల విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని విన్నవించారు. కుల గణన లేకపోవడం వలన ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేసే చేశారు. బేడ బుడగ జంగం వారు విద్య, ఉపాధి, సంక్షేమానికి నోచుకోవడం లేదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో అనేకం కుటుంబాలు వీధిన పడ్డాయి అన్నారు. ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించలేదని, కులగణలలో తమకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల కుటుంబాలు కుల గణన లేక ప్రభుత్వాలు అందించే సంక్షేమ ఫలాలు తమ వారికి అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి మందకృష్ణ మాదిగ స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఈ బేడ బుడగ జంగాల సమస్య నాకు పెద్దదని, దీన్ని త్వరగా కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లి కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యను విని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానన్న మందకృష్ణ మాదిగకు బేడ బుడగ సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, తాటికొండ కొండయ్య, శిరిశాల మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

### శ్రీ సత్యసాయి జిల్ల ఐసీడీఎస్ పీడీ ప్రమీలారాణి



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, డిసెంబరు 19,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 11 అంగన్వాడీ కార్యకర్త, 58 ఆయా పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కే.ప్రమీలారాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఖాళీలు పుట్టపర్తి, సి.కె.పల్లి, బత్తలపల్లి, ధర్మవరం, గుడిబండ, హిందూపురం, కదిరి, మడకశీర, నల్లచెరువు, ఓడీ చెరువు, పెనుకొండ, సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నాయన్నారు. అంగన్వాడి నియామకం కొరకు దరఖాస్తులను ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పొందవచ్చునన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 30 చివరి తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులను సమర్పించి రసీదు పొందాలన్నారు. నిర్ణీత గడువు దాటిన తర్వాత ఎటువంటి పరిస్థితులలోనూ దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా చేపడుతున్నామని, మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలు, నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు సంబంధిత సిడిపిఓ కార్యాలయాలను సంప్రదించవలసినదిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు నందిగామలో హిందూ సమ్మేళనం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మార్కెట్ యార్డ్‌లో నేడు (శనివారం) సాయంత్రం హిందూ సమ్మేళనం నిర్వహించ నున్నట్లు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు తెలిపారు. ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో హిందువులు హాజరై విజయవంతంచేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నుదుట తిలకం ధరించి రావాలని కోరారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్రీయబ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యుడు ప్రకాష్ నందిరాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన, యువ నాయకుడు రాజా హనుమంతరావు మాట్లాడారు. హిందూ సమాజ ఐక్యతను చాటే విధంగా ఈ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు శర్మ, మూర్తి, లక్ష్మి, కరుణ, జ్యోతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం యందు నిరసన

## ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు

**గుత్తి డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 2005 ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కి జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలని గుత్తి సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం మల్లేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నిర్మల,మల్లేష్ మాట్లాడుతూ గత 2 దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు పేదలకు ఆత్మస్వర్థాన్ని ఇస్తూ ఆర్థిక సోలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుంచి స్వతంత్రను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మాత్మ గాంధీ జాతీయ




ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి ఆ స్థానంలో వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ మరియు ఆధివిక మిషన్ గ్రామ బిల్లు 2025 నీ గుత్తి సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. కావున కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు విషయంలో పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి. నిర్మల,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం. మల్లేష్,మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు, ఉన్నూరమ్మ, జయమ్మ,రమేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గరుడ పథకం పునరుద్ధరణకు వినతి

## మచిలీపట్నంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు వినతి పత్రం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ పరిధిలోని గరుడ పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు అనుబంధంగా ఉన్న క్రెడిట్ సొసైటీ ద్వారా అందిస్తున్న ఎలిజిబుల్ సదుపాయాల పరిమితిని పెంచాలని కోరుతూ మచిలీపట్నంలో వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, మచిలీపట్నం నివాసి పల్లా వజ్జల ఫణికుమార్ కు, వారి కార్యాలయంలో ఈ వినతి పత్రాన్ని అందజేశారు. క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ గుదూరి వెంకట మనుమంతరావు ద్వారా, క్రెడిట్ సొసైటీ మేనేజర్ గోర్తి శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారణాశి దుర్గాసారథి (జనరల్ సెక్రటరీ), అందుకూరి శ్రీమన్నారాయణ (క్రమశిక్షణ కన్వీనర్), నందిరాజు ప్రకాష్ (కోశాధికారి), నందిరాజు హనుమంతరావు (రాష్ట్ర యువ నాయకుడు), మంచికంటి ధనలక్ష్మి (రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు), రాచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 400 మందికి దుస్తులు పంపిణీ

## -నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినప్పుడే నిజమైన క్రిస్మస్ - మల్లెల గ్రూప్ సంస్థ.

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 19,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణంలో క్రిస్టియన్ రిఫార్మ్ చర్చి ఆవరణంలో అందరి క్రిస్మస్ వేడుకలను మల్లెల గ్రూప్ అధినేత, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, వారి సతీమణి మల్లెల సునీల్ ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల దంపతులు 400 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు మరియు పేదవారికి దుస్తులు పంపిణీ చేసి మంచి విందును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.




ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ రిఫార్మ్ చర్చి పాస్టర్ రవితేజ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినప్పుడే నిజమైన మానవత్వం అని క్రీస్తు బోధనలను అనుసరించి ఆచరించి ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని వాక్యోపదేశం చేశారు. అదేవిధంగా జమాతే ఇస్లాం హిందూ జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా గారు ప్రసంగిస్తూలి డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజుగారు గొప్ప మానవతావాది అని, కుల మత ప్రాంతాలకు అతీతంగా సేవలు చేసే వ్యక్తి అని, క్రీస్తు బోధనలను అనుసరిస్తూ ఆచరించే వ్యక్తి అని సమాజంలో జరుపుకునే అన్ని పండగలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండే వ్యక్తి అని, ఆయనకు కులం లేదు మతం లేదు ఆయన మతం మానవత్వం అని కొనియాడారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదేన్న ప్రసంగిస్తూ నల్ల జాతీయుల హక్కుల కోసం పోరాడిన నెల్సన్ మండేలా స్ఫూర్తితో వికలాంగుల హక్కుల కోసం పోరాడిన నల్ల సూర్యుడు ఆల్ ఫ్రెడ్ రాజు అని పేర్కొన్నారు. ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్కోట ఖదీర్, మూమెంట్ ఐడియల్ యూత్ పట్టణ అధ్యక్షులు ముల్లా ఇస్మాయిల్, దివ్యాంగుల సాధికారిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు లు మాట్లాడుతూ అందరి క్రిస్మస్ కార్యక్రమం సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల దంపతులు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు వారి సతీమణి సునీల్ ఆల్ ఫ్రెడ్ రాజు గార్లు మాట్లాడుతూ దేవుడు మాకు ఇచ్చిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఆజ్ఞ ప్రకారం, మన మతం మన తత్వం మానవత్వం అనే సిద్ధాంతముతో గత 19 సంవత్సరాల నుంచి ఈ అందరి క్రిస్మస్ వేడుకలను కుల మత ప్రాంత భేదభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని అందరి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నాము. మా సేవలు జీవితాంతం కొనసాగు లాగున మమ్మల్ని ఆశీర్వదించడానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జీవన్ సుశీల్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామెల్, మల్లెల గ్రూప్ సభ్యులు లక్ష్మినరేష్, అజిత్, యూకే బాలు,యూకే గంగాధర్, దానియేలు, మొదలగువారు మరియు సి ఆర్ సి చర్చి సంఘ పెద్దలు బివిఎస్ఎల్ దేవ ప్రసాద్, చిక్కన్న, మరియు సంఘ సభ్యులు మొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ పట్టణం కాకాని నగర్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకవర్గ గెజిట్ కాపీని ఆమెకు అందజేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలని, రైతులకు న్యాయం జరిగేలా పాలకవర్గం కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా రైతులకు చేరవేయడంలో మార్కెట్ యార్డ్ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర రాజుల సంఘం ఆత్మీయ సమావేశం

**గుత్తి డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు వడ్డెర బంధువులు, వడ్డెర నాయకులు, అందరు, మహేశ్వరుడు గుత్తి జైలు సూపరింటెండెంట్ ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాలతో, పూలమాలలతో, ఘనంగా సత్కరించారు, వారితో సూర్య వంశ వడియారాజుల సంఘం గుత్తి అధ్యక్షులు, పీట్ల చిరంజీవి, వారు మాట్లాడుతూ వడియా రాజుల సంఘాన్ని అభివృద్ధి చేయాలని ముందు ముందు జరగబోయే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో హనుమంతు, చంద్ర, ఓసీసీఐ రాష్ట్ర అధ్యక్షురాలు, లక్ష్మీదేవమ్మ, ఓసీసీసీఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, బత్తల మారుతి ప్రసాద్, మునేష్, ఫోన్, వెంకటరాముడు, హనుమన్న, శ్రీనివాసులు, రాజు, వీరన్న, నాగరాజు, నరేష్, వి సి రాజు, పోడొద్దీ సుధాకర్, పి. కొల్లన్న, వీరన్న, ప్లూమ్ శీనా, ఓసీసీఐ లైఫ్ మెంబెర్ వరద రాజులు తొండపాడు రామాంజనేయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# బహుజనుల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం

## డిసెంబర్ 29, న బీసీ ప్రతిఘటన నిరసన కార్యక్రమం ను జయప్రదం చేయండి. -బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు - శ్రీ చందు






**కుప్పం టౌన్ ప్రతినిధి,19,డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )**
బహుజనులు ఐక్యంగా పోరాడినప్పుడే రాజకీయ అధికారం దక్కుతుందని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు గారు పిలుపునిచ్చారు. కుప్పం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, స్థానిక బహుజన సేన కార్యాలయంలో బీసీ సామాజిక వర్గాల నాయకులు మరియు ఉద్యమకారులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చందు గారు మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు:'డిసెంబర్ 29న బీసీ ప్రతిఘటన' బీసీల హక్కుల రక్షణ కోసం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 29న నిర్వహించ తలపెట్టిన "బీసీ ప్రతిఘటన" నిరసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఐక్యతే ఆయుధం, అన్ని బహుజన సామాజిక వర్గాలు తమ బేధాభిప్రాయాలను పక్కన పెట్టి, ఒకే తాటిపైకి వచ్చినప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుందని, తద్వారానే రాజ్యాధికారం దిశగా అడుగులు వేయగలమని స్పష్టం చేశారు. కార్యాచరణ లో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని అన్ని బీసీ సంఘాలు, మేధావులు మరియు యువత ఈ నిరసనలో స్వచ్ఛందంగా పాల్గొని బహుజనుల గళాన్ని వినిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బహుజన సేన స్థానిక నాయకులు, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు మరియు సామాజిక ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ డిసెంబర్ 29 కార్యక్రమానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమం లో బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందప్ప,బహుజన సేన మదనపల్లి నాయకులు లారా, జయ్యన్న, భాను,జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి SSM శివకుమార్, ఉపాధ్యక్షులు కుమార్,బహుజన నాయకులు వాసు, కుప్పం మండల అధ్యక్షుడు వేలు,అరుణాచలం మరియు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు అమరావతిలో

## బాల హక్కుల పరిరక్షణ కమిషన్ నియామక ఇంటర్వ్యూలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల నియామకానికి సంబంధించిన ఇంటర్వ్యూలు అమరావతిలో మూడవ రోజుకు చేరుకున్నాయి. మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఈ ఇంటర్వ్యూలను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మిడి సంధ్యారాణి స్వయంగా పర్యవేక్షిస్తూ, ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని అధికారులకు మార్గదర్శకాలు ఇస్తున్నారు. ఇంటర్వ్యూ కమిటీలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వి.ఎస్.బి.జి. పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా పాల్గొని అభ్యర్థులతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు ఇంటర్వ్యూలలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చురుకుగా పాల్గొని అభ్యర్థుల అనుభవం, బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రశ్నలు అడిగి సమగ్రంగా పరిశీలించారు. బాలల హక్కులను సమర్థవంతంగా పరిరక్షించే దిశగా కట్టుబడి పనిచేసే అర్హులైన వ్యక్తులను ఎంపిక చేయడమే ఈ నియామక ప్రక్రియ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన

**ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు వినతుల స్వీకరణ**

**పలు కాలనీలకు చెందిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి నాయకులు**




**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు టీడీపీ నాయకులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించి.. ప్రతి ఒక్కరికీ పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకుంటారన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మెజార్టీ అర్జీలకు ఇప్పటికే పరిష్కారం చూపామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సైఫుద్దీన్, క్లస్టర్ ఇంచార్జ్ లు వన్నురప్ప, కేశవ నాయుడు, గారు కాశీ విశ్వేశ్వర%ఽ% కోదండ రామ స్వామి ఆలయం చైర్మన్ నరేంద్ర చౌదరి, టిడిపి నాయకులు ఇస్మాయిల్, దాడి శ్రీనివాస్ చౌదరి, పూల భాష, దాడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి వ్యవసాయ సమన్వయ సమావేశం





**సంజామల డిసెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్** కోయిలకుంట్ల డివిజన్‌లో ని సంజామల మండల సమైక్య కార్యాలయం, సంజామల నందు నిన్న వ్యవసాయ శాఖ, SERP మరియు అనుబంధ శాఖల అధికారులతో కలిసి ప్రకృతి వ్యవసాయ విభాగం FMT నాగేంద్ర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. పెట్టుబడి ఖర్చులు తగ్గడం నేల సారవంతత పెరగడం పంట దిగుబడులు మెరుగుపడడం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. MPDO సాల్మన్ మాట్లాడుతూ, మహిళలందరూ ఇంటి వద్ద పెరటి తోటలు ఏర్పాటు చేసుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలను కుటుంబ అవసరాలకు వినియోగించడంతో పాటు గ్రామంలోని ఇతర కుటుంబాలకు కూడా అందించాలన్నారు. దీని ద్వారా కుటుంబాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా గ్రామస్థాయిలో సమగ్ర ఆరోగ్యాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగి, రైతులు అధిక ఆదాయం పొందగలరని తెలిపారు. SERP అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ గురుస్వామి మాట్లాడుతూ, సంఘాలలోని ప్రతి మహిళా సభ్యురాలు ఇంటి వద్ద పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని, పొలం ఉన్న మహిళలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి మెరుగైన ఆదాయం సాధించే దిశగా ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన NFA శ్రీ రామకృష్ణ ప్రకృతి వ్యవసాయం అమలు విధానాలు, నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (NMNF) లక్ష్యాలు మరియు కార్యక్రమాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం అమలవుతున్న గ్రామాలలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ రూపొందించడమే ఈ సమన్వయ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామస్థాయిలో మూడు రోజుల పాటు క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ, SERP మరియు అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎంపికైన గ్రామాలలో గ్రామసభలు, ర్యాలీలు మరియు సంఘాల వారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలోని అరవిందనగర్ లోని సియస్ఐ హెూళి ట్రినిటీ చర్చిలో శుక్రవారం రాత్రి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు (తేనేటి విందు మరియు క్రిస్మస్ వేడుకలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ సుధాకర్ బాబు, ఆర్యకటిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హరి కృష్ణారావు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, రజక కార్పొరేషన్ డైరక్టర్ పరమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, నాయి బ్రాహ్మణ పెడరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహ మూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ బల్లా పల్లవి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, క్రిస్టియన్ కార్పొరేషన్ అధికారి మధుసూదన్, బిషప్ శామ్యూల్ శ్రీనివాస్, జాన్సన్, కృపాదాస్, మాజీ నగర పాలక సంస్థ మేయర్ ఎం.స్వరూప్, గుత్తి బిషప్ వాసు, తదితర బిషప్ లు, పాస్టర్లు, క్రిస్టియన్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సియస్ఐ హెూళి ట్రినిటీ చర్చి పాస్టర్ కృపాదాస్ బైబిల్ పఠనం చేశారు.

**రాష్ట్ర అభివృద్ధికి సిఎం కృషి**

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ముందుగానే నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి సిఎం ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతోందన్నారు. సమాజంలో అందరూ ఉత్తమమైన వారిగా మారాలని, సాటి మనిషిని ప్రేమించాలని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలన్నారు. ప్రభుత్వం క్రిస్టియన్ల జెరూసలేం యాత్రకు సహకారం అందిస్తున్నారని, వారికి క్రిస్మస్ కానుకలు అందిస్తున్నారని, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

**కూటమి ప్రభుత్వం అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మాట్లాడుతూ.. క్రిస్టియన్లకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ యార్డు చైర్మన్, తదితరులు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంపీ, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు క్రిస్మస్ కేక్ ని కట్ చేశారు. తదనంతరం పాస్టర్లు ప్రార్థనలు చేశారు.





# "మండల వ్యవసాయ అధికారి అప్పోజీ, మరియు మండల సర్వేయర్ రత్నప్ప కి పితృవియోగం"



**రామకుప్పం,19,డిసెంబర్ (రిపబ్లిక్ న్యూస్)** మండల వ్యవసాయ అధికారి అప్పోజీ గారి తండ్రి ఈరోజు రాత్రి 1గం"సమయంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, సింగసముద్రం గ్రామం లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. అజాతశత్రువుగా పేరు పొందిన వ్యక్తి, మ ృతుడు " చిన్నపుల్లప్ప " ఆదర్శవంతమైన వ్యక్తిగా, నిగర్విగా పేరు పొందారు. వారి మరణవార్త విన్న వెంటనే మండలంలోని రైతులు, అధికారులు మరియు స్థానిక నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేవలం ఒక అధికారి తండ్రిగానే కాకుండా, సమాజంలో మంచి వ్యక్తిగా ఆయన అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. మరణం పట్ల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సంఘాల నేతలు మరియు ప్రజా ప్రతినిధులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. అంత్యక్రియలు సాయంత్రం 4 గంటలకు వారి స్వగ్రామమైన సింగసముద్రం లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం




**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబరు 19 రిపబ్లిక్ న్యూస్** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయంలో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు. రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ఘనంగా చౌడేపల్లి బస్టాండ్ నందు చల్లా బాబు జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్** పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బస్టాండ్ నందు చల్ల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ప్రారంభించారు. పుంగనూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చల్లా రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు స్థానిక శివాలయంలో చల్లా బాబు అభ్యున్నతి కోసం విశేష పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్, ముని వెంకటప్ప, జంపాల శ్రీనివాసులు, వెంకటరమణ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైష్ణవి దేవికి శుక్రవారం పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్** మండలం లోని పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మార్గశిర మాసం అమావాస్య శుక్రవారం సందర్భంగా అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగ భైరవ స్వామి కి ఆలయ అర్చకరాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకం చేసి రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించారు. చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉభయ దారులుగా చౌడేపల్లికి చెందిన హేమలతగా వ్యవహరించారు .ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# సుగువాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**రాయచోటి, 19 డిసెంబర్ ( రిపబ్లిక్ న్యూస్ )**తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు లుగా నూతనంగా ఎన్నికైన సుగువాసి ప్రసాద్ బాబుని అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండ కింద మనోహర్, సత్యాల రామకృష్ణ నేడు రాయచోటి గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డివీఎంసీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టి ప్రజల అభివృద్ధికి తమరు కృషి చేయాలని సుగవాసి ప్రసాద్ బాబుని కోరడంతో త్వరలో జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపుతానని ప్రసాద్ బాబు తెలిపారని పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాథ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# జగిత్యాలనుండి కొత్తపేటకు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించండి....

## -జగిత్యాల డిఎంకు కొత్తపేట మాజీ సర్పంచ్ మినుగు అంజయ్య డిమాండ్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల రాయికల్ కొత్తపేట నైట్ హాల్ట్ బస్సును ప్రారంభించాలని ఆ గ్రామ సర్పంచ్ మినుగు రాజ్యాగంగు అంజయ్య జగిత్యాల ఆర్టీసీ డిఎం అధికారులకు వినతి పత్రం ఇచ్చారు మాకు 40 సంవత్సరాల నుండి జగిత్యాల రాయికల్ కొత్తపేట బస్సు నడుస్తుండేది బస్సు కరోనా సమయాన బస్సు రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు అప్పటినుండి మొన్ని ఈ మధ్యలో ఆ బస్సును పునరుద్ధరించారు కానీ మధ్యలో కురిసిన వర్షాలకు ముటపెల్లి తాల్లా ఒర్రే పై కట్టిన వంతెన తెగిపోవడంతో అట్టి బస్సు రద్దు చేశారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాగేశ్వర ఆలయం కొత్తపేటలో ఉన్నది అలాగే వేంపల్లి వెంకట్రావు పెట్ కు గోదావరికి అలాగే జగన్నాథ్ పూర్ కూడా బస్సు ను పునర్దించాలని మాజీ సర్పంచ్ మీనుగు అంజయ్య కోరారు బస్సు పునర్దించుకుంటే లేనియెడల బస్ డిపో ముందు ధర్నా చేస్తామని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను వినాతి పత్రంలో హెచ్చరించారు

# భూపతిపూర్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను సాల్వాలతో సత్కరించిన విశ్వబ్రాహ్మణ సేవా సంఘం



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్గౌడ్ ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి లను భూపతిపూర్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘము వారు ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి ఈ రోజు సన్మాన కార్యక్రమం చేసిసర్పంచ్ గుర్రం భావన -మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి, వార్డ్ మెంబెర్స్ సంకోజీ శేఖర్, గుగ్గిళ్ల రమ్య -రాజ శేఖర్ లను శాలువా లతో సన్మానించిన సంఘ పెద్దలు ఇందులో ఉప సర్పంచ్, ఇద్దరు వార్డ్ మెంబెర్స్ విశ్వకర్మలు కావడం విశేషం!అని నూతన సర్పంచ్ మాట్లాడి అలాగే అన్ని విదాలుగా భూపతిపూర్ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సంఘానికి సహాయ సహకారాలు ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమం లో గుండోజీ గంగాధర్, ప్రహ్లాద హరీష్,లక్ష్మినారాయణ, అంజి, నరేష్, రాజేందర్, వెంకటస్వామి, రాజేశం వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చులు తెలిపాలి -ఎన్నికల సంఘం




**రాయికల్ పట్టణం డిసెంబర్19,( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల్లో తమ ఖర్చుల వివరాలు సమర్పించాలి సరైన వివరాలు ఇవ్వకపోతే పదవులు కొలిపోవాడమే కాకుండా 3 సంవత్సర కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదుఅభ్యర్థులు వెంటనే ఎంపిడివో లకి వివరాలు అందించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేశారు

# గ్రామ పరిపాలన రాయికల్ మండల శాఖ అధ్యక్షులుగా ముద్దం దశ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల కమిటీ నేడు జిల్లా అధ్యక్షులు గుర్రం రత్నాకర్ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ముద్దం దశ కుమార్ ఉపాధ్యక్షుడు మేదిని జలంధర్ అమ్ముల శ్యామ్ ప్రధాన కార్యదర్శి దారా నరేష్ కోశాధికారి బత్తుల నరసయ్య మరియు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అన్నపు పద్మ మరియు కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి జంపాల పద్మ లావణ్య నీరటి అంజలి సుచిత్ర నాహేధ భాను మరియు తొగరి రాజేందర్ బైరి సుధీర్ వంకరి శ్రీనివాస్ .. ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు తెలిపారు

# రేపు జరిగే నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన సభ జయప్రదం చేయాలని ఆల్మయి పేట్ గ్రామ రాజన్న యువసేన నాయకుల ఆహ్వానం



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం లో పలు గ్రామాలలో బి ఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన శుభ సందర్భంగా వారికి గుండె నిండా ధైర్యాన్ని ఇచ్చే విధంగా అభివృద్ధి పరంగా ముందుకు వెళ్లే విధంగా దిశా నిర్దేశం చేయడం కోసం జోగిపేట పట్టణంలో నిర్వహించ తలపెట్టిన నూతన సర్పంచుల అభినంద సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు విచ్చేస్తున్న సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేయడమే కాకుండా గ్రామాలకు రావాల్సిన నిధులు ఎలా వస్తాయి ఎలా గ్రామాన్ని అభివృద్ధి పరచాలి అనే ముఖ్యమైన విషయాలను వివరించడం కోసం వారి యొక్క విలువైన సమయాన్ని మన నియోజకవర్గానికి ఇస్తున్న సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న బి ఆర్ఎస్ కార్యకర్తలు గెలుపొందిన నూతన సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాజన్న యువసేన సభ్యులు కోరుకుంటున్నారు ఈ యొక్క అభినందన సభను విజయవంతం చేయగలరని రాజన్న యువసేన సభ్యులు కోరుకుంటున్నారు

# జగన్ బెదిరిపు రాజకీయాలు మానాలి

## కోటి సంతకాలు బోగస్ సంతకాలే -మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**:వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని, మెడికల్ కాలేజీలపై వైసీపీ సేకరించిన కోటి సంతకాలు బోగస్ సంతకాలే అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. బెదిరింపు చర్యలతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర పీపీపీ విధానంపై జగన్ విమర్శల గురించి స్పందించారు. 'వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా పీపీపీ విధానాన్ని కొనసాగించారు. కానీ జగన్‌కు మాత్రం పీపీపీ విధానం నచ్చడం లేదు. పీపీపీ విధానంలో గతంలో జరిగిన అభివృద్ధి జగన్‌కు కనిపించడం లేదు. కేవలం రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై విష ప్రచారం చేస్తున్నారు. జగన్ విధ్వంసకర మాటలు మాట్లాడుతున్నారని అంటూ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, కేవలం పగటి కలలు కంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం వల్ల మెడికల్ సీట్లు పెరుగుతాయని, పేదలకు వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. అలాగే జగన్ వ్యాప్తి చేస్తున్న అపోహలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

----------

# జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి అవార్డు

**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
కాంబోడియా దేశం నుండి ఫేక్ యాప్ ల ఆపరేట్ చేస్తూ డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ డబ్బును భారీగా ఫేక్ అకౌంట్లలోకి బదలాయించిన గుట్టు రట్టు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో రాయదుర్గం యు.పి.ఎస్ , రాయదుర్గం రూరల్ , జిల్లా సైబర్ విభాగం పోలీసులు కేసును చేదించారు.

### ఐదుగురు సభ్యులు గల ముఠా అరెస్టు

**రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్ ఫోన్ లు స్వాధీనం**

రాయదుర్గం మండలం వేపరాళ్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నరసింహప్ప జోన్ 18 న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు క్రైమ్ నెంబర్.112/2025, యు / ఎస్ 318(4) బి.ఎన్.ఎస్, సెక్షన్ 66 (డి) ఐ టి యాక్ట్ కింద నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ గారి పర్యవేక్షణలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సి.ఐ లు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్ , ఎస్సైలు నాగమధు, గుర్నాథరెడ్డిల సారథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగాయన్నారు. ఆగస్టు 1 న ఐదుగురు సభ్యులు గల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్ ఫోన్ లు, కారు, 20 ఏటిఎం కార్డ్స్, 15 సిమ్ కార్డ్స్, 05 బ్యాంక్ పాస్ బుక్కులు, 10 చెక్కు బుక్కులు, 02 రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు.

**డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి చేతుల మీదుగా అవార్డు అందజేత**



రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి చేతుల మీదుగా శుక్రవారం మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ అవార్డును అనంతపురం రేంజ్ డిఐజి షిమూషి ఐపీఎస్ గారి సమక్షంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ గారి సారథ్యంలో రాయదుర్గం యు.పి.ఎస్ , రాయదుర్గం రూరల్ , జిల్లా సైబర్ విభాగం పోలీసులు అందుకున్నారు.

**13 ఫేక్ అకౌంట్లలోకి డబ్బు వెళ్లినట్లు వెల్లడయ్యింది**
డిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి చేశారన్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైన సమయంలో కరెక్ట్ టైంలో గుట్టురట్టు చేశారని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి కేసులను పరిష్కరించినప్పుడే ప్రజల్లో గౌరవం పెంపొందుతుందని, ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకుని జిల్లా పోలీసులు మరిన్ని కేసులను సమర్థవంతంగా, సమిష్టిగా ఛేదిద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.
రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యంత ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతీ మూన్నెళ్లకు ఒకసారి ప్రకటించే ఏబిసిడి ( అవార్డు ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్ ) అవార్డు జిల్లాకు దక్కడం ... రాష్ట్ర డిజిపి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం.

# విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

## నేతల భూకబ్జాలతో పరువు పోతోంది
## చర్యలు తీసుకోకుంటే పెట్టుబడులు వెనక్కే
## మాజీమంత్రి, వైకాపా నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు



విశాఖపట్టణం,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**అధికార పార్టీ నేతల భూకబ్జాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలకు దిగారు.. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌కు తీవ్ర భంగం కలుగుతోందన్న విమర్శలు ఊపందుకుంటున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు భూ కబ్జాలు, భూ వివాదాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలు పెట్టుబడుల కోసం ముందుకొచ్చే ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయని అన్నారు. రాజకీయ వర్గాలు, పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని
డిమాండ్ చేశారు.. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అన్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని గుడివాడ విమర్శించారు .. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు.. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

-------------

# బాల కార్మికులకు విముక్తి

**బాల కార్మికులు వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు**

**కర్నూల్ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ కొండారెడ్డి బురుజు నుండి నంద్యాల చెక్పోస్ట్ వరకు షాపులో బేకరీ షాప్ లో రాజ్ విహార్ సర్కిల్స్ సి క్యాంప్ మార్కెట్ యాడ్ అలాగే నంద్యాల చెక్పోస్ట్ నందు స్పెషల్ డ్రైవ్ వారు తనిఖీలు చేయడం జరిగింది సి క్యాంప్ మార్కెట్ షాప్ లో యజమానులకు అవేర్నెస్ ఇవ్వడం జరిగింది 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో ఉంచుకున్నట్లయితే యజమాను పిల్లలకు తక్షణమే 20వేల నుండి 50 వేల వరకు తక్షణమే ఇవ్వాలి అలాగే లక్ష రూపాయల వరకు జరిమాణం ఉంటుంది దీనితోపాటు ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుంది



కాబట్టి పిల్లలను పనులు చేయించకూడదు అని షాప్ యజమానులకు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆదోని ఏ ఎల్ ఓ ప్రతాప్ రెడ్డి, సుందరేస్, రాముడు. అలాగే పోలీస్ బృందం తాలూకా స్టేషన్ ఏ ఎస్ ఐ ప్రకాష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్



జయకుమార్, రామస్వామి, ధనరాజు, అలాగే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ రాజేష్ రెడ్డి, ఎన్ సి ఎల్ పి రంగారెడ్డి డి సి పి యు స్టాఫ్ నరసింహులు సోషల్ వర్కర్ అలాగే కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మౌనిక ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలు నేరం : సీడీపీఓ




**మహానంది, డిసెంబర్19, (రిపబ్లిక్ న్యూస్)** బాల్యవివాహాలు చేయడం నేరమని ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మండలంలోనీ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహల చట్టాల గురించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందరరేగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన లేకపోవడం వల్లే బాల్య వివాహాలు చేస్తున్నారన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. గ్రామ స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులు వారికి ఉన్న అధికారాలను వివరించారు. సంరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాలలో చైల్డ్ వెలేరే, ప్రొటెక్షన్ కమిటీలు, బాల్య వివాహ నిరోధక కమిటీల ప్రాముఖ్యత గురించి, ప్రభుత్వ సంస్థలు బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కలిసి పని చేయాలని కోరారు. మహానంది ఎఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్య వివాహం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహం చేయడంలో పాల్గొన్న వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలు విద్య ద్వారానే జీవితంలో ముందు ఉండగలరని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. పోక్సో చట్టం, సైబర్ నేరాల గురించి వివరించారు. అనంతరం బాల్య వివాహాలు చట్ట విరుద్ధం పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత, ఎంఈఓ- 2 విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించిన ఐఎంఏ మహిళా వైద్య విభాగం

## శ్రీ శారద విద్యాపీఠం పాఠశాలలో అవగాహన కల్పించిన మహిళా వైద్యులు మాధవి, అరుణకుమారి, రాధిక, సునీత, భారతి, లలిత






**నంద్యాల బ్యూరో,డిసెంబర్ 19,(పబ్లిక్ న్యూస్):** నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ లో ఉన్న శ్రీ శారదా విద్యాపీఠం ఉన్నత పాఠశాల బాలికలకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి మంచి విద్యార్థి లక్షణాల గురించి, మహిళా వైద్య విభాగం కార్యదర్శి, గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత నెల వారి ఋతు క్రమ సమయంలో తీసుకోవలసిన శుభ్రత గురించి, మహిళా వైద్య విభాగం నిర్వాహక కార్యదర్శి గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మంచి స్పర్శ, చెడు స్పర్శ లపై, రజస్వల అయిన సమయంలో శరీరంలో వచ్చే మార్పుల గురించి, మహిళా వైద్య విభాగం కార్యవర్గ సభ్యురాలు న్యూరాలజిస్ట్ డాక్టర్ భారతి విద్యార్థులపై మొబైల్, సోషల్ మీడియా ప్రభావం గురించి, ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత మానసిక ఒత్తిడిని అధిగమించడం అన్న అంశంపై, డాక్టర్ అరుణ కుమారి నీతి కథలతో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా,"కేర్ బియాండ్ క్లినిక్స్" ( క్లినిక్ లు దాటి సంరక్షణ) అనే పథకం చేపట్టి విద్యా సంస్థలలో వైద్య శిబిరాలు, వివిధ అంశాలపై అవగాహన సదస్సులు ఏడాది పాటు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పాఠశాల ప్రధానాచార్యులు వెంకటకృష్ణ, పాఠశాల కమిటీ సభ్యులు వసుంధరా దేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# భావితరాలకు హిందూ గొప్పతనం తెలియాలి

**- కండే శ్యామ్ సుందర్ లాల్.**

**హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి- సిలువేరు వేణు.**




**నంద్యాల బ్యూరో,డిసెంబర్ 19,(పబ్లిక్ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా హిందూ సమ్మేళన%శీ% నిర్వహించడంఅలాగే బాలాజీ కాంప్లెక్స్ నందు ఈనెల 21వ తేదీన ఆదివారం రోజు సాయంత్రం 4గంటలకు హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ సిలివేరి వేణుగోపాల్ హిందూ సమ్మేళన అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం నందు ఈనెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని, ప్రతి హిందువు కుటుంబం సమేతంగా రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శివ యోగేంద్ర నంద స్వామి వారు ముఖ్య అతిథిగా విచ్చేయడం వారి యొక్క అనుగ్రహ భాషణం ఉంటుందని తెలపడం జరిగినది అలాగే ముఖ్యఅతిథిగా బాలాజీ కాంప్లెక్స్ కౌన్సిలర్, టిడిపి నాయకులు కండే శ్యాంసుందర్ లాల్, డాక్టర్ డి మాధవి, బివసుమతి ,డాక్టర్ ఉదయ్ శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలపడం జరిగినది శ్యాంసుందర్ లాల్




మాట్లాడుతూ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం ఎంతో గొప్పదని కొనియాడారు ప్రతి ఒక్క హిందువు తమ పిల్లలతో హిందూ సమ్మేళనంలో పాల్గొని హిందూమతం గొప్పదనాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు కావున బాలాజీ కాంప్లెక్స్ వాసులందరూ ఈ యొక్క హిందూ సమ్మేళనాన్ని దిగ్విజయం చేయడంలో తమ వంతుగా ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరుకావాలని సభాముఖంగా కోరడమైనది . ఈ కార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ బస్తీ ప్రముఖులు దుద్దెల సురేష్ బాబు , కె.వి రవికుమార్ , చింతలపల్లె వాసు,కటకం శ్యాంప్రసాద్, సిరిగిరి బాలాజీ , రాయసం బాబురావు, పోలయ్య, బి గాని ప్రసాద్, కసెట్టి చంద్రశేఖర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%శౌ% జై హింద్%శౌ%" అని నినాదం చేశారు.

# డిజిటల్ న్యాయం ఈ- ఫైలింగ్ వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా పౌర సరఫరాల అధికారి జె.రవిబాబు.






**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 19,(పబ్లిక్ న్యూస్):**డిజిటల్ న్యాయపాలన వల్ల వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని అందువల్ల విద్యార్థులు డిజిటల్ పాలన, ఈ ఫైలింగ్ వాటిపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పౌర సరఫరాల అధికారి, నంద్యాల జిల్లా వారు పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం నంద్యాల సెయింట్ జోసెఫ్ హైస్కూల్ నందు ప్రధాన అధ్యాపకులు శ్రీమతి రాగిణి గారి అధ్యక్షతన వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని డిశెంబరు 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నటువంటి వారోత్సవాలలో భాగంగా నంద్యాల సెయింట్ జోసెఫ్ హైస్కూల్ నందలి విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ పాలన వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి, జె. రవిబాబు గారు మరియు జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాష, నంద్యాల %హ్%. జోసెఫ్ హైస్కూల్ ప్రధాన అధ్యాపకులు రాగిణి మరియు సదరు హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాష ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ న్యాయం అంటే ఇ-కోర్టులు, వర్చువల్ విచారణలు, ఈ-ఫైలింగ్ వంటి సాంకేతికతల ద్వారా కేసులను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన అధ్యాపకులు రాగిణి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై మరియు కన్జ్యూమర్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి, జె. రవిబాబు గారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యతలో లోపం గాని, కొలతలలో తేడా గమనించినట్లయితే వెంటనే అధికారులను కలిసి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చు, అలా పరిష్కారం కానీ ఫిర్యాదుల పైన వినియోగదారుడు జిల్లాస్థాయి కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కమీషన్లో ఫిర్యాదు చేసి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు మొండి వైఖరి

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం రోజు,ఓర్వకల్లు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు తీర్మానం ఆమోదం చేయకుండా నీల్ల ట్యాంక్ కు ఆల్ రెడీ కనెక్షన్ ఉన్నాయి కొత్త బోరుతోటవీదీనందు వేశారు కానీ అనీరు తోటలో వీధి కి మరియు పక్క వీధిలో కీ అవసరం కానీ అధికారులు దుర్వినియోగం తో మరలా అదే ట్యాంక్ కు ప్రజాధనం తో వృదా చేస్తున్నారు దీన్ని గ్రామ ప్రజలు వ్యతిరేకిస్తున్న పంచాయతీ కార్యదర్శి నాగరాజు అది ఏమి పట్టించుకోవడం లేదు దీనిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి గ్రామస్తులు కోరుచున్నారు



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

రిపబ్లిక్



# నూతన సర్పంచ్ కు సన్మానం





**మల్లాపూర్ డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నూతన సర్పంచ్ గా గెలుపొందిన రేగుంట గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ లను భారత రాష్ట్ర సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ అభివృద్ధికి కృషి చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, వీఎస్ఎస్ ఛైర్మన్ కలుసని రాజన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్, కాటిపల్లి నారాయణ, వార్డు సభ్యులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల అభినందన సభ



**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**
బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచుల అభినందన సభ శనివారం 20/12/2025 జోగిపేటలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో జరగనున్నది ఈ సభకు మన మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు మరియు సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చింత ప్రభాకర్ గారు సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీపట్లోల్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి గారుఅందోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారు హాజరుకానున్నారు ఉదయం 11 గంటలకు మొదలయ్యే సభకు గెలిచిన సర్పంచులు ఓడిన సర్పంచ్ అభ్యర్థులు గెలిచిన వార్డు మెంబర్లు ఓడిన వార్డు మెంబర్ అభ్యర్థులు ముఖ్య కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము ..

# భూపతిపూర్ గ్రామ సర్పంచ్ గెలుపు వూరేగింపులో పాల్గొన్న ప్రభుత్వ అధికారి ?



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల రెండు విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 14న రాయికల్ మండలం భూపతిపూర్లొ నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల నియమాలిని ఉల్లంఘన చోటుచేసుకుంది విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సర్పంచులు గుర్రం భావన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నట్లు వీడియో దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి సంబంధించిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరాల్ కావడంతో అధికార యంత్రాంగం లో చర్చనీయాంశంగా మారింది ఈ విషయమై ఎంపీడీవో వింగి చిరంజీవిని వివరణ కోరగా సంబంధిత వీడియోలను జిల్లా కలెక్టర్కు పంపించినట్లు తెలిపారు ఆలాగే స్పైలాంగ్ కార్డ్ ఆధ్వర్యంలో గ్రామంలో విచరణ చేపట్టినట్టు పేర్కొన్నారు నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సొసైటీ శాఖ స్పష్టం చేశారు ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ కార్యక్రమాలు పాల్గొనరాదని ఎన్నికల నియమాలు స్పష్టంగా పేర్కొంది పార్టీలో ఈ నేపాధ్యంలో ఈ ఘటనపై కఠినా తీసుకునే అవకాశం ఉంది

# భూపతిపూర్ బొడ్డుపల్లి విజయ్ గ్రూప్-3 పరీక్షల ఉత్తీర్ణత సీనియర్ అకౌంటెంట్ ఫైనాన్స్ బాధ్యతలు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపెల్లి విజయ్ గ్రూప్%–%3 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీనియర్ అకౌంటెంట్ ఫైనాన్సా బాధ్యతలు స్వీకరించనున్నారు గతంలో గ్రూప్%–%1లో కేవలం 1 మార్కు తేడాతో, గ్రూప్%–%2లో 2 మార్కుల తేడాతో అవకాశం చేజారినప్పటికీ నిరుత్సాహపడకుండా పట్టుదలతో కృషి చేసి ఈ విజయం సాధించారు. ప్రస్తుతం రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌ను గ్రామ ప్రజలు, మిత్రులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బుజరంపేట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ ఘనవిజయం




**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 17వ తేదీబుధవారం జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరంపేట్ గ్రామం సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి ఘట్టం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని. బుజరంపేట గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# రాయికల్ మండల స్వర్ణకార సంఘం లో గ్రామపంచాయతీల ఎన్నికల విజేతలకు సన్మానం

**-జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతీ చారి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారుఈ సందర్భంగా భూపతిపూర్ ఉపసర్పంచ్‌గా గెలుపొందిన మూగల సంజీవ చారి, మైతాపూర్ వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన తోగిటి నవీన్‌లను ఘనంగా సన్మానించారుస్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర్ణకార సంఘానికి చెందిన సభ్యులు విజయం సాధించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారుఈ కార్యక్రమంలోజిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతి, మండల స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పొలాస చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మచారి, బులియన్ ప్రధాన కార్యదర్శి తోగిటి ప్రసాద్, బులియన్ కోశాధికారి శ్రీరాముల గంగాధర్‌తో పాటు మండల స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.యు.పి.పి. జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, అల్లకట్టు సత్యనారాయణ







**రాయికల్ పట్టణం డిసెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శానమోని నర్సిములు, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సత్తిరాజు శశికుమార్ యాదవ్ లు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అల్లకట్టు సత్యనారాయణ, ఉన్నత పాఠశాల డబ్బా ఇబ్రాహీంపట్నంను, జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల స్వామి యాదవ్, రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రాజేంద్రప్రసాద్ ఉన్నత బాలుర పాఠశాల మెంట్ పల్లి లను నియమించినట్లు పేర్కొన్నారు. భాషా పండితులు, స్కూల్ అసిస్టెంట్ భాషలుఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, భాషల అభివృద్ధే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు జిల్లా ఎన్నికల వరకు పూర్తి బాధ్యతలతో సంఘ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినట్లు జగిత్యాల జిల్లా శాఖను బలోపేతం చేయడానికి అన్ని భాషల ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేర్చుకొని ఆరు నెలలలో సంఘాన్ని విస్తరించాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంజన్నభక్తుల కొరకు 100 వసతి గృహ సముదాయము కు టి టి డి నిధులు మంజూరు

**- ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల జిల్లా భక్తులు**




**రాయికల్ పట్టణం డిసెంబర్19,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్ల కొండగట్టు దేవస్థానం భక్తుల కొరకు వసతి గృహాలు కావాలి భక్తులు పూజారులు కోరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు పవన్ కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు లోని వీరాంజనేయ స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం 100 గదుల వసతి సముదాయ నిర్మాణం చేయాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు 100 గదుల సముదాయ నిర్మానానికి కావలసిన ప్రదేశం కూడా నిర్ణయించబడింది 100 గదుల వసతి సముదాయ నిర్మాణ నికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మరియు టీ టీ డీ ల్ ఓ సి చైర్మన్ హిమాయత్ నగర్ నేమురి శంకర్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ 100గదుల వసతి సముదాయ నిర్మాణానికి టీ టీ డి అనుమతులు మంజూరు అవడం సంతోష కరం అని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం లో భక్తుల సౌకర్యార్థం కోసం 100 గదుల వసతి సముదాయ నిర్మాణానికి టీ టీ టీ బోర్డు తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసారు
అలాగే ఈ కీలక నిర్ణయానికి సహకరించిన జన సేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ టీ టీ డీ అధికారులకు టీ టీ డీ చైర్మన్ మరియు టీ టీ డీ బోర్డు సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా అలాగే తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ మీడియా సమావేశం లో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నాయకులు జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి శ్రీ బెక్కం జనార్ధన్ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు బొల్లి రాము ఎల్మడ జైపాల్ రెడ్డి బెక్కం ప్రవీణ్ భూపతి మధు పార్టీ నాయకులుమరియు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

# ప్రమాణ స్వీకారం కు ముందే గ్రామ అభివృద్ధి పనులు మొదలుపెట్టిన నాదు లాపుర్ బి ఆర్ ఎస్ సర్పంచ్

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 19( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గ ఆందోల్ మండలం నాదు లాపూర్ గ్రామ సర్పంచ్ గా బి ఆర్ఎస్ పార్టీగా అభ్యర్థిగా గెలుపొందిన నల్లోల్ల అనిత రమేష్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రమాణ స్వీకారం కాకముందే గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని మొదలు పెట్టడం కోసం తన సొంత డబ్బులను ఖర్చు పెడుతూ గ్రామంలో డ్రైనేజీ మోరీలను నిర్మించడం కోసం తన శక్తివంతన లేకుండా గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం కాకముందే గ్రామములో అభివృద్ధి కార్యక్రమాల కోసం పనిని మొదలుపెట్టిన ఏకాక గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా నిలిచిన వ్యక్తిగా అనిత రమేష్ ఏది ఏమైనా పంచాయతీకి గ్రామానికి నిధులు వచ్చిన రాకుండా నన్ను నమ్ముకొని నా గ్రామ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో గెలిపించిన సందర్భంగా నా వంతు కృషిగా నాపై ఉంచిన



నమ్మకంతో నేను నా గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటాను కాబట్టి అందులో ఒక భాగంగా ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమాలను మొదలుపెట్టడం జరిగింది నా యొక్క పని విభాగాల్లో పని నిబంధనలో నా గ్రామ ప్రజలే నాకు ముఖ్యం కాబట్టి నా గ్రామ ప్రజలకు కావాల్సిన అభివృద్ధి సదుపాయాలను చేయడమే నా యొక్క అంతిమ లక్ష్యం వారికోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామ ప్రజల సమస్యల కోసం ప్రతి విషయంలో ప్రతి విషయంలో ముందుండి సహకరిస్తానని ఎల్లవేళలా చెప్తూనే కాదు ఆచరణలో కూడా అమలు చేస్తానని చెప్పు నిరూపిస్తానని నమ్మకం కలిగించడం కోసం ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమాలే కాదు నా యొక్క గ్రామాన్ని మండలంలో కాదు జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని నాపై నమ్మకంతో నన్ను గెలిపించారు దాని అమలు చేయడం నా యొక్క బాధ్యత దీనికి గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటున్నాను

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు

**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగకుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు



కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

## కొత్త చట్టాలతో కార్మికుల హక్కులకు భంగం -కేంద్రం తీరుపై మండిపడ్డ లెఫ్ట్ నేతలు

విజయవాడ,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు.

స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్‌లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్




రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్‌ఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు. ఇదికాక బ్యాంకుల్లో తీసుకున్న మరో 10 లక్షల కోట్లు చెల్లించకుండా మొండి బకాయిలుగా మార్చి బ్యాంకులను దివాళా తీయించడాన్ని ఏమనాలన్నారు. ప్రభుత్వ రంగంలో బీమా కంపెనీలు ఉండడం వల్ల ప్రజల సొమ్ముకు, దేశ ఆర్థికవ్యవస్థకు భద్రత వుంటుందని 1956లో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేశారు. అదే సంవత్సరం సెప్టెంబర్ 1న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ప్రభుత్వ రంగంలో ఏర్పడింది. 98 శాతం క్లెయిమ్‌లను సకాలంలో అమలు చేసి ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన బీమా కంపెనీగా ఎల్ఐసి అభివృద్ధి చెందింది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.54.52 లక్షల కోట్ల విలువైన ఆస్తులు కలిగిఉంది. ఈ రంగాన్ని కబ్జా చేయాలని చాలా కాలంగా దేశ, విదేశీ బీమా కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ రంగంలో 50 శాతం లోపు మాత్రమే ప్రైవేట్ పెట్టుబడులు వుండాలనే నిబంధనను క్రమంగా సవరిస్తూ 74 శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ మోడీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పాస్ చేసుకుంది. ఈ నిర్ణయం పాలసీదారుల వ్యక్తిగత గోప్యతకు, దేశ ఆర్థిక భద్రతకు అత్యంత ప్రమాదం అని వారు అభిప్రాయపడ్డారు.

# 29 నుండి జనవరి 2వ తేదీ వరకు

## కపిలేశ్వరాలయంలో తెప్పోత్సవాలు



తిరుపతి,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 29 నుండి జనవరి 2వ తేదీ వరకు తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఐదు రోజులపాటు జరిగే తెప్పోత్సవాల లో మొదటిరోజైన డిసెంబరు 29వ తేదీన శ్రీ వినాయక స్వామివారు, శ్రీ చంద్రశేఖర్ స్వామివారు పుష్కరిణిలో 9 చుట్లు విహరిస్తారు. నవంబరు 30న శ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారు 9 చుట్లు, డిసెంబరు 31న శ్రీ సోమస్కందస్వామివారు 9 చుట్లు, జనవరి 1న శ్రీ కామాక్షి అమ్మవారు 9 చుట్లు, జనవరి 2న శ్రీ చండికేశ్వరస్వామివారు మరియు శ్రీ చంద్రశేఖర స్వామివారు తెప్పలపై 9 చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఊంజల సేవ, తెప్పోత్సవాలు నిర్వహిస్తారు.జనవరి 3వ తేదీన ఆరుద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు, శ్రీ శివగామి అమ్మవారు, శ్రీ మాణిక్యవాసగ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించనున్నారు. తెప్పోత్సవాల సందర్భంగా టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు...

## క్రికెటర్లు యువరాజ్ , రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.



# కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

## న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు

## అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు -హెచ్చరించిన సైబర్ పోలీసులు

హైదరాబాద్,**డిసెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫామ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500



డాలర్లు గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.




# సిరీస్ సొంతం

## ఆఖరుటీ20 లో భారత్ ఘన విజయం

### తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య ధనాధన్ షో -వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా మ్యాజిక్

-అహ్మదాబాద్ : ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ టీమ్ ఇండియా 3-1తో సొంతమైంది. శుక్రవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఆఖరు టీ20లో ఆతిథ్య భారత్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 232 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (65, 35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (31, 17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించటంతో 10 ఓవర్లలో 118/1తో పటిష్ఠంగా నిలిచిన సఫారీలు.. బుమ్రా, వరుణ్ చక్రవర్తి మ్యాజిక్‌కు తేలిపోయారు. విరామం తర్వాత వరుస వికెట్లు పడగొట్టిన భారత్ మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. 20 ఓవర్లో 8 వికెట్లకు దక్షిణాఫ్రికా 201 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (73, 42 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), హార్దిక్ పాండ్య (63, 25 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. భారత పర్యటనలో టెస్టు సిరీస్‌ను 2-0తో సాధించిన దక్షిణాఫ్రికా.. వన్డే సిరీస్‌ను 1-2, టీ20 సిరీస్‌ను 1-3తో ఓటమిపాలైంది.

తిలక్, హార్దిక్ షో

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ (34) ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో ధనాధన్ జోరు చూపించగా.. సంజు శాంసన్ (37) సైతం 4 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగాడు. దీంతో తొలి వికెట్‌కు భారత్ 63 పరుగులు జోడించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (5) మరోసారి నిరాశపరిచాడు. నం.3 బ్యాటర్ తిలక్ వర్మ (73), ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య (63) అర్థ సెంచరీలతో చెలరేగారు. సంజు శాంసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించిన తిలక్ వర్మ.. హార్దిక్ పాండ్యతో కలిసి విధ్వంసం సృష్టించాడు. పాండ్య, తిలక్ నాల్గో వికెట్‌కు 115 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో తిలక్ వర్మ 30 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే హార్దిక్ ఫిఫ్టీ పూర్తి చేశాడు. ఈ ఇద్దరి జోరుతో 17.4 ఓవర్లలోనే భారత్ 200 మార్క్ చేరుకుంది. పాండ్య నిష్క్రమించినా.. శివమ్ దూబె (13 నాటౌట్) ఓ ఫోర్, సిక్సర్‌తో చెలరేగాడు. ఆఖరు ఓవర్లో తిలక్ వర్మ రనౌట్‌గా అవుటయ్యాడు. 20 ఓవర్లలో భారత్ 5 వికెట్లకు 231 పరుగులు చేసింది.

డికాక్ మెరిసినా..

232 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (65) దంచికొట్టాడు. అర్షదీప్ సింగ్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఫోర్లతో 23 పరుగులు పిండుకున్న డికాక్.. వరుణ్ చక్రవర్తిని సైతం ఉతికారేశాడు. దీంతో తొలి ఆరు ఓవర్లలో సఫారీలు 67 పరుగులు పిండుకున్నారు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 30 బంతుల్లో అర్థ సెంచరీ బాదిన డికాక్.. దక్షిణాఫ్రికాను లక్ష్యం దిశగా నడిపించాడు. మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ (13) తోడుగా తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించిన డికాక్%ొ% డెవాల్డ్ బ్రెవిస్ (31)తో కలిసి రెండో వికెట్‌కు 51 పరుగులు



జోడించాడు. 10 ఓవర్లలో 118/1తో సఫారీ ఫేవరేట్‌గా నిలిచింది. విరామం తర్వాత బంతి అందుకున్న బుమ్రా.. డికాక్‌ను అవుట్ చేయగా.. ఆ తర్వాత హార్దిక్ బ్రెవిస్‌ను సాగనంపాడు. వరుణ్ ఒకే ఓవర్లో మార్‌క్రామ్ (6), ఫెరీరా (0)లను మాయ చేయటంతో సఫారీలు కష్టాల్లో పడ్డారు. మార్కో యాన్సెన్ తనదైన శైలిలో దూకుడు చూపించినా.. మరో ఎండ్ నుంచి సహకారం దక్కలేదు. వరుణ్ చక్రవర్తి (4/53) నాలుగు వికెట్లతో మాయ చేశాడు.

# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్‌లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రవర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1%ఇ% తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.

# ఫైనల్లో యువ భారత్

## శ్రీలంకపై ఘన విజయం -ఫైనల్లో పాక్‌తో అమీతుమీ

### అండర్-19 ఆసియా కప్



దుబాయ్: వైస్-కెప్టెన్ విహాన్ మల్హోత్ర (45 బంతుల్లో 61 నాటౌట్), ఆరోన్ జార్జ్ (49 బంతుల్లో 58 నాటౌట్) చెలరేగడంతో అండర్-19 ఆసియా కప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో యువ భారత్ 8వికెట్లతో శ్రీలంకను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై పాక్ నెగ్గింది. వర్షంవల్ల భారత్-లంక మ్యాచ్‌ను 20 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 138/8 స్కోరు సాధించింది. హెనిల్ పటేల్, కనిష్క్ చౌహాన్ చెరో రెండు వికెట్లు తీశారు. ఛేదనలో భారత్ 18 ఓవర్లలో 139/2 స్కోరు చేసి అలవోకగా నెగ్గింది. విహాన్, ఆరోన్ మూడో వికెట్‌కు అభేద్యంగా 114 పరుగులు జోడించారు. దాంతో విహాన్-ఆరోన్‌లకు సంయుక్తంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక రెండో సెమీఫైనల్‌నూ వర్షం వల్ల 27 ఓవర్ల చొప్పున నిర్ణయించారు. తొలుత బంగ్లా 26.3 ఓవర్లలో 121 రన్స్‌కు కుప్పకూలింది. సులువైన లక్ష్యాన్ని పాక్ 16.3 ఓవర్లలో 122/2 స్కోరుతో ఛేదించింది.

# ధోనీ స్థానాన్ని కార్తీక్ శర్మ భర్తీ చేసేనా?



భారత క్రికెట్ చరిత్రలో మహేంద్ర సింగ్ ధోనీ స్థానాన్ని భర్తీ చేయడం ఎవరికైనా ఒక పెద్ద సవాలు. ఫినిషర్‌గా, మెరుపు వేగంతో వికెట్ కీపింగ్ చేస్తూ మ్యాచ్‌లను గెలిపించే ధోనీ లాంటి ఆటగాడి కోసం భారత్ ఎప్పటి నుంచో వెతుకుతోంది. అయితే, తాజాగా ఐపీఎల్ 2026 వేలంలో జరిగిన ఒక సంఘటన చూస్తుంటే.. భారత్‌కు ఆ 'నెక్ట్స్ ధోనీ' దొరికేశాడన్న చర్చ మొదలైంది. ఆ సంచలన ఆటగాడే కార్తీక్ శర్మ. అబుదాబిలో జరిగిన ఐపీఎల్ 2026 వేలంలో రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల వికెట్ కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మ హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం రూ. 30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన ఇతని కోసం ఫ్రాంచైజీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ (ఏకంగా రూ. 14.20 కోట్లు వెచ్చించి ఇతనిని దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలో ప్రశాంత్ వీర్‌తో కలిసి అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా (అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా) కార్తీక్ శర్మ రికార్డు స ృష్టించాడు. చెన్నై జట్టు ధోనీ వారసుడి కోసం చూస్తున్న తరుణంలో, కార్తీక్ శర్మను ఎంచుకోవడం వెనుక ధోనీ హస్తం కూడా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.కార్తీక్ శర్మ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన కార్తీక్ కోసం అతని తల్లిదండ్రులు ఆస్తులను కూడా విక్రయించారు. కార్తీక్ శిక్షణ కోసం అతని తండ్రి వ్యవసాయ భూమిని అమ్మేశారు. అతని తల్లి తన బంగారు నగలను సైతం తాకట్టు పెట్టి కుమారుడి క్రీడా కలలకు మద్దతుగా నిలిచారు. ఒకానొక దశలో దేశవాళీ టోర్నమెంట్‌ల సమయంలో డబ్బులు లేక కార్తీక్ మరియు అతని తండ్రి నైట్ షెల్టర్లలో నిద్రించిన రోజులు కూడా ఉన్నాయి.ధోనీకి ఉన్న కొన్ని లక్షణాలు కార్తీక్ శర్మలో ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. దేశవాళీ క్రికెట్‌లో 164కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ సిక్సర్ల వర్షం కురిపించాడు. అలాగే, వికెట్ల వెనుక చురుకుగా ఉంటూనే, బ్యాటింగ్‌లో ఒత్తిడిని దరిచేరనీయకుండా మ్యాచ్‌ను ముగించే సత్తా ఇతని సొంతం. క్లీన్ హిట్టింగ్‌తో బంతిని మైదానం వెలుపలికి పంపడంలో ఇతడు దిట్ట. ప్రస్తుతం టీమ్ ఇండియాలో వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ, ఒక పక్కా ఫినిషర్ అవసరం ఉంది. ఐపీఎల్ 2026లో చెన్నై తరపున కార్తీక్ గనుక మెరిస్తే, త్వరలోనే భారత జట్టులో నీలి రంగు జెర్సీలో చూడటం ఖాయమని క్రికెట్ పండితులు జోస్యం చెబుతున్నారు.కష్టాల కడలిని దాటి వచ్చిన ఈ యువకెరటం, ఐపీఎల్ వేదికగా తన సత్తా చాటి భారత క్రికెట్‌లో ధోనీ వారసుడిగా ఎదుగుతాడని కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు.

# సెమీస్‌కు సాత్విక్ జోడీ



హాంగ్జౌ: భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. గ్రూప్-బిలో భాగంగా శుక్రవారం జరిగిన తమ ఆఖరి, మూడో మ్యాచ్‌లో మూడోసీడ్ సాత్విక్ ద్వయం 17-21, 21-18, 21-15తో చిరకాల ప్రత్యర్థి జంట, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఆరోన్ యా/సో వూ యిక్ (మలేసియా)ను చిత్తు చేసింది. గంటకుపైగా సాగిన హోరాహోరీ పోరులో తొలి గేమ్ కోల్పోయినా వెరవని భారత జోడీ.. తర్వాతి రెండు గేముల్లో అద్భుతంగా పుంజుకుంది.. దీంతో వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచిన సాత్విక్ జంట.. గ్రూప్ టాపర్‌గా సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఈ క్రమంలో భారత్ తరపున ఈ మెగా టోర్నీలో సెమీస్ చేరిన తొలి పురుషుల డబుల్స్ జంటగా సాత్విక్/చిరాగ్ రికార్డుకెక్కారు.

# బాగా ఆడినా సెలెక్ట్ చేయలేదు

## టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్



తాను మెరుగైన ప్రదర్శన చేసినా భారత సెలెక్టర్లు పట్టించుకోలేదని టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అన్నాడు. ఆ సమయంలో కాస్త బాధపడినా.. తనకు తాను సర్ది చెప్పుకున్నానని తెలిపాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025ని ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ఇషాన్ కిషన్.. ఫలితం ఆశించకుండా తన ప్రయత్నం తాను చేస్తున్నానని తెలిపాడు. ఈ విజయం తన జీవితంలో మరిచిపోలేని అదుతేమైన క్షణమని చెప్పుకొచ్చాడు. 'నేను భారత జట్టుకు ఎంపిక కానప్పుడు చాలా బాధపడ్డాను. ఎందుకంటే నేను బాగా రాణించినా.. నాకు అవకాశం దక్కలేదు. ఇంకా నేను మెరుగ్గా ఆడలేమోనని నాకు నేను చెప్పుకున్నాను. బహుషా జట్టును గెలిపించాలేమో.. సమష్టిగా రాణించాలేమోనని భావించాను. ఇలాంటి పరిస్థితుల్లో నిరాశకు గురవ్వకుండా చూసుకోవడం కీలకం. కుర్రాళ్లకు నేను ఇచ్చే సలహా కూడా ఇదే. నిరాశ ఎప్పుడూ మిమ్మల్ని ఒక అడుగు వెనక్కి నెట్టేస్తుంది. నిరాశకు లోనవ్వకుండా మరింత కష్టపడేందుకు ప్రయత్నించాలి. మీపై మీకు నమ్మకం ఉండాలి. లక్ష్యంపై ఫోకస్ పెట్టాలి.చాలా సార్లు అవకాశం దక్కుతుందని చూస్తారు. కానీ జట్టులో మీ పేరు కనిపించదు. అలాంటి సమయంలో బాధ కలుగుతుంది. నేనైతే అలాంటి స్థితిలో లేను. నేను ఫలితాన్ని పట్టించుకోవడం లేదు. అత్యుత్తమ ప్రదర్శన చేయడంపైనే ఫోకస్ పెట్టాను.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజయం నా జీవితంలోనే మరిచిపోలేని క్షణం. ఎందుకంటే నా కెప్టెన్సీలో ఎప్పుడూ దేశవాళీ టోర్నీ గెలవలేదు. ఇది మనల్ని మనం నిరూపించుకోవాల్సిన సమయం. కొన్నిసార్లు మనల్ని మనం సందేహించునే పరిస్థితులు ఎదురవుతాయి. కానీ ఇలాంటి విజయాలు సాధించినప్పుడు అవన్నీ మరిచిపోతాం. మీ సామర్థ్యం ఏంటో.. మీ ఆటలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో, ఆటను ఎలా మలుపు తిప్పాలో అర్థమవుతుంది. ఈ విజయంతో నాపై నాకు నమ్మకం పెరిగింది. ముఖ్యంగా నా బ్యాటింగ్‌పై మరింత విశ్వాసం ఏర్పడింది.'అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు.

# 'అఖండ 2' సక్సెస్.. వారణాసిలో బాలయ్య, బోయపాటి ప్రత్యేక పూజలు



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా విజయోత్సాహంలో భాగంగా బాలకృష్ణ, బోయపాటి శ్రీను వారణాసిలో పర్యటించి కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు.
సినిమా సక్సెస్ అయిన సందర్భంగా చిత్ర బృందం వారణాసిలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ పర్యటనలో బాలకృష్ణ, బోయపాటి ఇద్దరూ సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి కనిపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు ఈ వీడియోను విస్తృతంగా షేర్ చేస్తున్నారు.డిసెంబర్ 12న విడుదలైన 'అఖండ 2' చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హిందుత్వం, ఆధ్యాత్మికత నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటించారు.

# తెలుగు సినిమాలను మిస్ అవుతున్నా



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, తాను మళ్లీ తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నానని, 'బాహుబలి' వంటి గొప్ప చిత్రంలో నటించడం తన కల అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని పంజాగుట్టలో ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ కడాలి చక్రవర్తి (చక్రి) కొత్తగా ఏర్పాటు చేసిన "సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో – అకాడమీ"ని రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు."నాకు తొలి విజయాన్ని అందించింది తెలుగు సినిమానే. ఇక్కడి ప్రేక్షకులు నన్ను ఎంతో ఆదరించారు. ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాలు చేయకపోవడంతో అందరినీ చాలా మిస్ అవుతున్నాను. మంచి కథ దొరికితే తప్పకుండా నటిస్తాను. నా అభిమానులంతా నా కోసం ప్రార్థించండి" అని రకుల్ కోరారు. హైదరాబాద్‌లో ఉండి షూటింగ్ చేయాలనే కోరిక బలంగా ఉందని, ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నానని ఆమె వెల్లడించారు.'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రకుల్, అతి తక్కువ కాలంలోనే ఎన్టీఆర్, మహేశ్ బాబు, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో కలిసి నటించి స్టార్‌డమ్ సంపాదించారు. ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలపై దృష్టి సారించిన ఆమె, నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

# 'పుష్ప 2' రికార్డు బ్రేక్ చేసిన 'ధురంధర్'...

## ఓటీటీలో ఆల్ టైమ్ రికార్డు!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' థియేటర్లలో రికార్డులు సృష్టిస్తూనే, ఓటీటీ డీల్‌లోనూ కొత్త సంచలనానికి తెరలేపింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ డీల్ విలువ ఏకంగా రూ. 285 కోట్లుగా ఉంది. ఇది ఇటీవలే 'పుష్ప 2' సాధించిన రూ. 275 కోట్ల ఓటీటీ డీల్‌ను అధిగమించడం గమనార్హం.'ఉరీ' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదలైంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి, రూ. 1000 కోట్ల క్లబ్ వైపు దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే ఓటీటీ హక్కులకు భారీ పోటీ ఏర్పడింది. నిబంధనల ప్రకారం, థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30 లేదా ఫిబ్రవరి మొదటి వారంలో 'ధురంధర్' నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది.అయితే, ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో నెట్‌ఫ్లిక్స్ కుదుర్చుకున్న రూ. 285 కోట్ల ఒప్పందం కేవలం మొదటి భాగానికా లేక రెండు భాగాలకు కలిపా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. ఇక 'ధురంధర్: రివెంజ్' పేరుతో రానున్న రెండో భాగం 2026 మార్చి 19న విడుదల కానుంది.

# ట్రంప్ ఇచ్చిన క్రిస్మస్ విందుకు హాజరైన బాలీవుడ్ నటి మల్లికా షెరావత్



ప్రముఖ బాలీవుడ్ నటి మల్లికా షెరావత్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన క్రిస్మస్ విందుకు ఆమెకు ప్రత్యేక ఆహ్వానం అందింది. నిన్న జరిగిన ఈ వేడుకకు హాజరైన మల్లిక, తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇవాళ ఇన్‌స్టాగ్రామ్‌లో అక్కడి ఫొటోలను, వీడియోలను షేర్ చేశారు.ఈ వేడుకలో పాల్గొనడం "మాటల్లో చెప్పలేని అద్భుతమైన అనుభూతి" అని మల్లికా పేర్కొన్నారు. తనకు ఈ గౌరవం దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందంగా అలంకరించిన క్రిస్మస్ చెట్లు, విద్యుత్ దీపాల మధ్య దిగిన ఫొటోలను ఆమె పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వీడియోను కూడా ఆమె పంచుకున్నారు. ఆ వీడియోలో ప్రేక్షకుల్లో మల్లిక కూడా కనిపించారు.మల్లికా షెరావత్‌కు వైట్‌హౌస్ నుంచి ఆహ్వానం రావడం ఇది రెండోసారి. గతంలో 2011లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌కు ఆమె హాజరయ్యారు. 2008 అమెరికా ఎన్నికల నేపథ్యంలో తెరకెక్కిన 'పాలిటిక్స్ ఆఫ్ లవ్' చిత్రంలో నటించినందుకు అప్పట్లో ఆమెను ఆహ్వానించారు.కెరీర్ విషయానికొస్తే, 'మర్డర్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మల్లిక.. 'హిస్స్', 'పాలిటిక్స్ ఆఫ్ లవ్' వంటి అంతర్జాతీయ చిత్రాల్లో కూడా నటించారు. ఇటీవల ఆమె రాజ్‌కుమార్ రావ్, తృప్తి డిమ్రితో కలిసి 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో' చిత్రంలో కనిపించారు.

# చూసేవాళ్ల కళ్లలోనే లోపం

## విమర్శలను కొట్టిపారేసిన నటుడు



ప్రముఖ నటుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్' సినిమా ట్రైలర్ లాంచ్‌లో జరిగిన ఓ సంఘటనపై సీనియర్ నటుడు రాకేశ్ బేడీ తాజాగా స్పందించారు. ఈ సినిమాలో ఆయన 71 ఏళ్ల రాజకీయ నాయకుడి పాత్ర పోషించగా, 20 ఏళ్ల సారా అర్జున్ ఆయన కూతురిగా నటించింది. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో రాకేశ్, సారాని ఆప్యాయంగా పలకరించిన వీడియో వైరల్ అయింది. ఆయన ఆమె భుజంపై ముద్దు పెడుతున్నట్లు కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై రాకేశ్ స్పందిస్తూ 'ఇది చాలా మూర?త్వం' అని కొట్టిపారేశారు."సారా వయసులో నా కన్నా సగానికంటే తక్కువ. సినిమాలో నా కూతురిగా నటించింది. షూటింగ్ సమయంలో కలిసినప్పుడల్లా ఒక తండ్రికి కూతురు ఎలా ఆప్యాయంగా హగ్ ఇస్తుందో, తను కూడా నన్ను అలాగే పలకరించేది. మా మధ్య మంచి తండ్రీకూతుళ్ల బంధం ఉంది. ఆ రోజు వేదికపై కూడా అదే ఆప్యాయతను చూపించాను. కానీ ప్రజలు అందులోని ప్రేమను చూడటం లేదు. చూసేవాళ్ల కళ్లలోనే లోపం ఉంటే మనమేం చేయగలం?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సారా తల్లిదండ్రులైన నటుడు రాజ్ అర్జున్, సన్య కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారని రాకేశ్ గుర్తు చేశారు. "ఆమె తల్లిదండ్రులు అక్కడే ఉండగా, బహిరంగంగా అందరి ముందు నేనెందుకు చెడు ఉద్దేశంతో అలా ప్రవర్తిస్తాను? సోషల్ మీడియాలో చిన్న విషయాన్ని పెద్దది చేసి వివాదం సృష్టించడం అలవాటైపోయింది" అని ఆయన అన్నారు.
తనకు వచ్చిన విమర్శలతో పాటు, 'శ్రీమాన్ శ్రీమతి', 'భాభీ జీ ఘర్ పర్ హై' వంటి సీరియల్స్ చూస్తూ పెరిగిన అభిమానులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. "నేను నన్ను సమర్థించుకోవడం లేదు. ఇన్నేళ్లుగా నేను చేసిన పనులే నాకు రక్షణగా నిలుస్తున్నాయి" అని ఆయన స్పష్టం చేశారు.




# ట్రైలర్ టాక్: బైరాన్‌పల్లి యుద్ధంలో ఫుట్‌బాల్ ఛాంపియన్

టాలీవుడ్ లో ఇప్పుడు పిరియాడిక్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. ఆ కోవలోకే వస్తోంది వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా నిర్మిస్తున్న 'ఛాంపియన్'. ఇప్పటికే టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ట్రైలర్ ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటేనే ఇదొక ఎపిక్ డ్రామా అని అర్థమైపోతోంది. రోషన్ కెరీర్ లోనే ఇది బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమాగా కనిపిస్తోంది.కథ విషయానికి వస్తే 1948 నాటి హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో సినిమాను సెట్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానంలో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు, రజాకార్ల ఆగడాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఇందులో హీరో రోషన్ ఒక ఫుట్‌బాల్ ప్లేయర్ గా కనిపిస్తున్నాడు. లండన్ వెళ్లి వరల్డ్ ఛాంపియన్ అవ్వాలనేది అతని కల. కానీ విధి అతన్ని ఆట మైదానం నుంచి యుద్ధభూమికి ఎలా లాక్కొచ్చింది అనేది చాలా ఆసక్తికరంగా చూపించారు.విజువల్స్ పరంగా సినిమా స్ట్రాంగ్ గా ఉన్నట్లు అనిపిస్తోంది. బైరాన్‌పల్లి ఇన్సిడెంట్, ఆనాటి పల్లెటూరి వాతావరణం, రజాకార్ల దాడులు.. ప్రతీ ఫ్రేమ్ లో మేకర్స్ పెట్టిన ఖర్చు కనిపిస్తోంది. చరణ్ అన్నట్లుగానే ఇది 'లగాన్' సినిమాను గుర్తు చేస్తూనే, దానికి ఫుల్ యాక్షన్ జోడించినట్లుగా ఉంది. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాల్లో వచ్చే బ్లాస్టింగ్స్, గన్ ఫైట్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి.హీరోగా రోషన్ మేకోవర్ కూడా కొత్తగా ఉంది. ఫస్ట్ హాఫ్ లో ఒక స్టైలిష్ ఫుట్‌బాల్ ప్లేయర్ గా, సెకండ్ హాఫ్ లో తుపాకీ పట్టిన రెబల్ గా రెండు వేరియేషన్స్ లో ఇరగదీశాడు. "ఈ ఊరుని విడవడం.. నా ప్రాణం విడిచినప్పుడే సుందరయ్య" వంటి డైలాగ్స్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ను చూపిస్తున్నాయి. అనస్వర రాజన్ తో లవ్ ట్రాక్ కూడా చాలా ఫ్రెష్ గా, క్లాసీగా అనిపిస్తోంది.టెక్నికల్ గా సినిమా చాలా స్ట్రాంగ్ గా ఉంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం, మిక్కీ జే మేయర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

# రేసులోనే పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్ది సినిమా 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు. ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆల్రెడీ సినిమా నుంచి రిలీజైన చికిరి సాంగ్ సెన్సేషనల్ హిట్ కాగా ఫస్ట్ షాట్ గా వచ్చిన టీజర్ పెద్ది పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే పెద్ది సినిమా రిలీజ్ విషయంలో ఇంకా డౌట్ కొనసాగుతూనే ఉంది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు.. చరణ్ పెద్ది సినిమాను మార్చి 27 రిలీజ్ ఫిక్స్ చేశారు. మార్చి 26న నాని ది ప్యారడైజ్ సినిమా వస్తుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో దసరా తర్వాత వస్తున్న ది ప్యారడైజ్ మీద భారీ హైప్ ఏర్పడింది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు వెంట వెంటనే రిలీజ్ అవుతున్నాయి. రెండు సినిమాలు రెండు డిఫరెంట్ కంటెంట్ తో వస్తున్నాయి. రేసులో ఏ సినిమా కూడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదనిపిస్తుంది. ఐతే రీసెంట్ గా పెద్ది సినిమానే మార్చి 27 నుంచి సమ్మర్ కి షిఫ్ట్ అవుతుందని టాక్ వచ్చింది. కానీ ఆ వార్తలకు మరోసారి హీరో ద్వారా చెక్ పడింది. లేటెస్ట్ గా ఛాంపియన్ సినిమా ఈవెంట్ కి వచ్చిన చరణ్ పెద్ది సినిమా మార్చి 27న వస్తుందని మరోసారి అనౌన్స్ చేశాడు. సో పెద్ది అయితే అనుకున్న డేట్ కే వచ్చేలా దాదాపు ఫిక్స్ అయినట్టే. ఇక నాని కూడా తన ప్రమోషన్స్ లో మార్చి 26 రిలీజ్ అని చెబుతున్నాడు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్.. పెద్ది డేట్ న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అనుకున్నారన్న టాక్ వచ్చింది. కానీ మళ్లీ ఆ ప్రయత్నాన్ని వెనక్కి తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను సమ్మర్ కి షిఫ్ట్ చేసి పెద్దిని అనుకున్న డేట్ కే తీసుకు రావాలని ప్లాన్ చేశారు మైత్రి మూవీ మేకర్స్. సో చరణ్ అనౌన్స్ మెంట్ తో మరోసారి పెద్ది అనుకున్న డేట్ కి రావడం పక్కా అని తెలుస్తుంది.

